


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
EVENING EDITIO
పేజీలు: 02
4 PM
www.suryaa.com





# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి

## తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలే భాగస్వాములు: సీఎం రేవంత్

## డిప్యూటీ సీఎంగా భట్టి, రజినికి జాబ్‌కార్డు అందజేసిన సీఎం

## తెలంగాణ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్



రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. ఎల్బీ స్టేడియంలో కిక్కిరిసన జనసందోహం, అగ్రనేతల సమక్షంలో రేవంత్‌తో ప్రమాణం చేయించారు గవర్నర్ తమిళిసై. రేవంత్ ప్రమాణం స్వీకారం తర్వాత మరో 11 మంది మంత్రులు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. వారితో గవర్నర్ తమిళిసై రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేయించారు. సీఎంతోపాటు డిప్యూటీ సీఎంగా భట్టి, మంత్రులుగా కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్, జూపల్లి, పొంగులేటి, తుమ్మల, రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ప్రమాణం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి AICC అగ్రనేతలు సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకతోపాటు కీలక నేత కేసీ వేణుగోపాల్, హిమాచల్ గవర్నర్ సుఖ్విందర్‌సింగ్ హాజరయ్యారు. రేవంత్ అను నేను అంటూ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తుండగా సభా ప్రాంగణం జయజయధ్వానాలతో మార్మోగింది. అభిమానులు ఈలలు,



కేకలతో హోరెత్తించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒకరి నొకరు కౌగిలించుకుని ప్రజలకు అభివాదం చేశారు. ప్రమాణస్వీకారోత్సవ వేదికపై రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రేవంత్ భార్య తోపాటు కూతురు, అల్లుడు, మనువడు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారోత్సవంతో ఎల్బీ స్టేడియం పరిసరాలు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి. కళాకారుల డప్పుదరువులు, ఆటపాటలు, మహిళలు బోనాలతో రావడంతో స్టేడియం సందడిగా మారింది. ఎల్బీ స్టేడియం ముందు లంబాడీ వేషధారణలో మహిళలు నృత్యాలతో ఆకట్టుకున్నారు. వేపమండలతో చిన్నారుల డ్యాన్సు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీతక్క ప్రమాణ స్వీకారం చేస్తున్నంత సేపు మార్మోగిన ఎల్బీ స్టేడియం, పవిత్ర హృదయంతో ప్రమాణం చేసిన సీతక్క.

## ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తొలి స్పీచ్..

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటి స్పీచ్ ఇచ్చారు. ముందుగా జై తెలంగాణ.. జై సోనియమ్మ అనే నినాదాలతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ఆశామాషీగా ఏర్పడింది కాదు అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం అనేక పోరాటాలతో, అమర వీరుల త్యాగాల పునాది మీద, ఎన్నో ఆకాంక్షలు, ఆశలతో ఏర్పాడిందని ప్రజలకు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మీ ఆలోచనలను పంచుకోవచ్చన్నారు. తెలంగాణను సంక్షేమ, అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత మీ రేవంత్ రెడ్డిది అన్నారు. ప్రగతిభవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలను బద్దలుకొట్టినామన్నారు. రేపు ఉదయం 10 గంటలకు జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా పేరుమార్చి ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడటానికి కృషి చేస్తానన్నారు. నగరంలోని శాంతి భద్రతలను కాపాడుతూ దేశంలో నేకాదు ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా చేస్తానన్నారు.



## రజినికి జాబ్‌కార్డు అందజేసిన సీఎం

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే పలువురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీలపై సంతకం చేశారు. అలాగే వికలాంగురాలైన రజినికి జాబ్ కార్డును అందజేశారు.

## తెలంగాణ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్



తెలంగాణ అసెంబ్లీ నూతన స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఆయన మంత్రిగా పని చేశారు. తాజాగా ఆయన్ను స్పీకర్‌గా ఎంపిక చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది.

## మంత్రులుగా ప్రమాణం చేసింది వీరే..

- మల్లు భట్టివిక్రమార్క
- ఉత్తమ్ కుమార్ రెడ్డి
- దామోదర రాజనర్సింహ
- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పొన్నం ప్రభాకర్
- కొండా సురేఖ
- ధనసరి అనసూయ(సీతక్క)
- తుమ్మల నాగేశ్వర్ రావు
- జూపల్లి కృష్ణారావు



## ప్రగతి భవన్ ఇకపై జ్యోతిరావు పూలె ప్రజా భవన్‌గా మార్పు

ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రగతి భవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలను బద్ధలుకొట్టామని అన్నారు. ప్రగతి భవన్ ఇకపై జ్యోతిరావు పూలె ప్రజా భవన్‌గా మారుస్తామని అన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజా దర్బార్ నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణను ప్రపంచంతో పోటీపడే విధంగా తయారు చేస్తామని.. పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారు.



## ఆరు గ్యారంటీలపైనే రేవంత్ తొలి సంతకం

తెలంగాణ నూతన సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రేవంత్‌రెడ్డి రెండు దస్త్రాలపై సంతకాలు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీల దస్త్రంపైనే ఆయన తొలి సంతకం చేశారు.





## సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డికి.. ప్రధాని మంత్రి నరేద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.'రేవంత్‌రెడ్డి.. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తాడని తాను హామీ ఇస్తున్నానని' ప్రధాని మోదీ 'ఎక్స్'లో తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ రేవంత్ రెడ్డి గారికి అభినందనలు. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని నేను హామీ ఇస్తున్నాను.ఇక.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన మిగతా మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందిన విషయం తెలిసిందే. ఆయా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల ఎంపిక విషయంలో బీజేపీ అధిష్టానం కసరత్తులు చేస్తోంది.

## ముఖ్యమంత్రి హోదాలో సచివాలయానికి రేవంత్

ఎల్బీ స్టేడియంలో ప్రమాణస్వీకారం అనంతరం ముఖ్యమంత్రి హోదాలో సచివాలయానికి బయలుదేరారు రేవంత్ రెడ్డి.







సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



# బానిసత్వపు సంకెళ్లు బద్దలయ్యాయి: రేవంత్ రెడ్డి

సీఎం అయిన తరువాత తాము ఏం చేస్తామని చెప్పారో.. అదే చేశారు రేవంత్ రెడ్డి. ప్రగతి భవన్ ఇకపై ప్రజాభవన్‌గా మారబోతోందని.. అక్కడ ప్రజాదర్బార్ నిర్వహిస్తామని అన్నారు. ఆరు గ్యారంటీల విషయంలోనూ మాట నిలుపుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా సోషల్ మీడియా వేదికగా తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ట్వీట్ చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో ప్రజాప్రభుత్వం కొలువుదీరిందన్నారు. బానిసత్వపు సంకెళ్లు బద్దలయ్యాయని పేర్కొన్న రేవంత్.. ఇక తెలంగాణ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటుందన్నారు. సామాజిక న్యాయం, సమాన అభివృద్ధితో, తెలంగాణ ఉజ్వలంగా వెలుగుతుందన్నారు. పేదల ముఖాల్లో వెలుగులు వెల్లివిరుస్తాయని, హక్కుల రెక్కలు విచ్చుకుంటాయన్నారు. త్వరలోనే తెలంగాణ ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.



# సా.5 గం.లకు తెలంగాణ కేబినెట్ భేటీ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, 11 మంది పార్టీ సీనియర్ నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ నేపథ్యంలో ఇవాళ సాయంత్రం 4.45 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం తొలి సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం భేటీ అయి పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## మంత్రులకు శాఖలు కేటాయించిన
# సీఎం రేవంత్ రెడ్డి


భట్టి విక్రమార్క - డిప్యూటీ సీఎం,రెవెన్యూ శాఖ


ఉత్తమ్ కుమార్ రెడ్డి - హోంమంత్రి


సీతక్క - గిరిజన శాఖ


తుమ్మల - రోడ్లు, భవనాలు


శ్రీధర్ బాబు - ఆర్థిక శాఖ


కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి - మున్సిపల్ శాఖ


కొండా సురేఖ - స్త్రీ, శిశు, సంక్షేమం


దామోదర - ఆరోగ్య శాఖ


పొన్నం ప్రభాకర్ - బీసీ సంక్షేమ శాఖ


జూపల్లి - పౌర సరఫరాల శాఖ


పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి - నీటి పారుదల శాఖ














